

# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 01- డిసెంబర్- 2024









RAMBABU MEDIA HOUSE

Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES

URVASI

POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER
ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




www.cinemaabazar.com
# సినిమా-బజార్
Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 01- డిసెంబర్- 2024

## 'పుష్ప-2' టికెట్ రేట్ల పెంపు



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప-2 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కానీ, మన రాష్ట్రంలో మాత్రం డిసెంబర్ 4 రాత్రి బెనిఫిట్ షోలతో ముందే సందడి చేయనుంది. హోంశాఖ ఉత్తర్వుల ప్రకారం, బెనిఫిట్ షో టికెట్ ధరపై రూ.800 అదనంగా చార్జ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. జీఎస్టీతో కలిపి సింగిల్ స్క్రీన్ టికెట్ ధర రూ.1121గా, మల్టీప్లెక్స్ టికెట్ ధర రూ.1239గా నిర్ణయించారు. తొలి నాలుగు రోజులకు సింగిల్ స్క్రీన్స్‌పై రూ.150, మల్టీప్లెక్స్‌లపై రూ. 200 అదనంగా చార్జ్ ఉంటుంది. డిసెంబర్ 9 నుంచి తగ్గుతూ, 23 తర్వాత సాధారణ ధరలు అమలులోకి వస్తాయి. 12,000కి పైగా స్క్రీన్లలో ఆరు భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రం భారీ స్థాయిలో ఆడియన్స్ అంచనాలను ంది.

## మోహన్ లాల్ హీరోగా రూపొందుతున్న '1000 కోట్లు' తెలుగు విడుదలకు సిద్ధం



మోహన్‌లాల్, కావ్య మాధవన్ ప్రధాన పాత్రల్లో నటించిన "1000 కోట్లు" చిత్రం తెలుగులో విడుదలకు సిద్ధమవుతోంది. శ్రీకర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కాసుల రామకృష్ణ నిర్మించిన ఈ సినిమా మలయాళంలో సూపర్ హిట్ అయ్యింది. ప్రఖ్యాత నటుడు నాగ మహేష్ వాయిస్ ఓవర్ అందించగా, సంగీతం రాతీష్ వేగ అందించారు. చిత్ర డబ్బింగ్ పూర్తయింది, త్వరలో విడుదల తేదీ ప్రకటించనున్నారు. జోషి దర్శకత్వం వహించారు.

## తెలుగులో 'పా.. పా..'గా రాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ 'డా..డా'



తమిళ బ్లాక్‌బస్టర్ డా..డా తెలుగులో పా..పా.. పేరుతో డిసెంబర్ 13న విడుదల కానుంది. జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట ఈ ఎమోషనల్ డ్రామాను ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియాలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తండ్రి-కొడుకు సెంటిమెంట్‌తో గణేష్ కె. బాబు తెరకెక్కించిన ఈ చిత్రం తమిళంలో 30 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ ఫీల్ గుడ్ సినిమా, కామెడీ ప్రేమ, భావోద్వేగాలతో తెలుగు ప్రేక్షకులను కూడా ఆకట్టుకుంటుందని నిర్మాత కంగా తెలిపారు.




## న్యూ టాలెంట్ రోర్స్ @ ప్రొడక్షన్ నెం 1 నుంచి వీణారావు ఫస్ట్ దర్శన్ లాంచ్



డైనమిక్ డైరెక్టర్ వైవీఎస్ చౌదరి తెరకెక్కిస్తున్న ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ద్వారా నందమూరి తారక రామారావు, తెలుగు అమ్మాయి వీణారావు గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. సుప్రియ యార్లగడ్డ, స్వప్నదత్ చేతుల మీదుగా వీణారావు ఫస్ట్ దర్శన్ విడుదల కాగా, ట్రెడిషనల్, మోడ్రన్ లుక్స్ లో ఆమె మెస్మరైజ్ చేశారు. ఆస్కార్ విజేతలు కీరవాణి, చంద్రబోస్, డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా ఈ ప్రాజెక్టుకు పని చేస్తున్నారు. వీణారావు నటనతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

## సెన్సేషనల్ కాన్సెప్ట్‌తో రాబోతున్న M4M



మోహన్ వడ్లపట్ల దర్శకత్వంలో, జో శర్మ (యూఎస్ఏ) హీరోయిన్‌గా రూపొందిన పాన్ ఇండియా సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎంఫోర్‌ఎం - మోటివ్ ఫర్ మర్డర్'. 110 ఏళ్ల సినీ చరిత్రలో తొలి సారి తీసిన విభిన్న కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ చిత్రం గోవా ఫిలిం ఫెస్టివల్‌లో హిందీ ట్రైలర్ విడుదలైన తర్వాత భారీ అంచనాలు సొంతం చేసుకుంది. ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ పాత్రలో నటించిన జో శర్మ సినిమాను ఉత్కంఠభరితంగా ఉంటుందని తెలిపారు. దర్శకుడు తొలి రోజు కిల్లర్‌ను గెస్ చేసిన వారికి రూ. 1 లక్ష బహుమతి ప్రకటించారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రూపొందిన ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.

## స్త్రీ గొప్పతనాన్ని ఆవిష్కరించే 'నారి'




ఆడపిల్లల ఎదుగుదలకు సమాజం సహకరించాల్సిన అవసరాన్ని చర్చించే చిత్రం నారి డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటి ఆమని ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో వికాస్ వశిష్ఠ, మౌనికరెడ్డి తదితరులు కీలక పాత్రలు పోషించారు. సూర్య వంటిపల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి శశి వంటిపల్లి నిర్మాత. రాష్ట్రమంత్రి సీతక్క విడుదల చేసిన పోస్టర్, గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. మహిళల కోసం సమాజం ఎలా మారాలో చెప్పే ఈ సినిమాను ప్రతి కుటుంబం తప్పక చూడాలని దర్శకుడు విజ్ఞప్తి చేశారు.